ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఐవీ రమణారావు

రమణారావును సన్మానిస్తున్న మంత్రి తుమ్మల

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 12 : తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్(ట్రస్మా) రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఖమ్మానికి చెందిన న్యూఇరా స్కూల్ చైర్మన్ ఇంజం వెంకటరమణారావుకి దక్కింది. హైదరాబాద్‌లో జరిగిన ప్రమాణ స్వీకారంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా శివరాత్రి యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఐవీ రమణారావు, కోశాధికారి జయసింహాగౌడ్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఫెమీ కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు, వీరారెడ్డి, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు బీబీఎం కాంతారావు, నాయుడు వెంకటేశ్వరరావు, నాసరయ్య, వండర్‌కిడ్స్ శశిధర్‌రెడ్డి, ఏర్షద్, అజరుద్దీన్, ప్రవీణ్, ఇస్మాయిల్, ఆక్స్‌ఫర్డ్ జాఫర్‌మతీన్, విన్‌ఫీల్డ్ శ్రీకాంత్, నలంద సూరిబాబు, ఇతర డివిజన్‌లకు చెందిన స్కూల్స్ యాజమాన్యాలు పాల్గొని అభినందించారు.

మంత్రి పొంగులేటికి తప్పిన ప్రమాదం

ప్రమాదానికి గురైన మంత్రి పొంగులేటి కారు

తిరుమలాయపాలెం, జనవరి 12 : రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఆదివారం రాత్రి తృటిలో ప్రమాదం తప్పింది. హనుమకొండ నుంచి ఖమ్మం వస్తుండగా రాత్రి 8:45 గంటల సమయంలో ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలకేంద్రం సమీపంలో కారు టైర్లు ఒక్కసారిగా పేలి కారు అదుపుతప్పింది. డ్రైవర్ వెంటనే చాకచక్యంగా కారును అదుపు చేయడంతో ప్రమాదం తప్పింది. కారులో ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎస్కార్ట్ వాహనంలో ఖమ్మం క్యాంపు కార్యాలయానికి వెళ్లిపోయారు. ఆ ప్రాంతంలో రహదారి బాగోలేకపోవడంతోనే టైర్లు పేలినట్టుగా తెలుస్తోంది.

19న మాస్టర్స్ బ్యాడ్మింటన్ సెలెక్షన్స్

ఖమ్మం సిటీ, జనవరి 12: ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో ఈ నెల 19వ తేదీ ఆదివారం మాస్టర్స్ బ్యాడ్మింటన్ సెలెక్షన్స్ పోటీలు నిర్వహిస్తున్నామని ఖమ్మం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, అడిషనల్ ఎస్పీ ఘంటా వెంకట్రావ్ తెలిపారు. ఆదివారం పటేల్ స్టేడియం ఆవరణలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 35, 40, 45, 50, 55, 60, 65, 70, ఆపైన వయసున్న విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ కేటగిరీల్లో నిర్ణీత ఒక్కరోజు మాత్రమే జరిగే సెలెక్షన్స్‌కు సంబంధించి ఆసక్తి కలిగిన క్రీడాకారులు ముందస్తుగా పేర్లు నమోదు చేసుకుని 17వరకు ఎంట్రీలు పంపించాలన్నారు. సింగిల్స్‌కు ఎంట్రీ ఫీజు రూ.800, డబుల్స్‌కు రూ. 1000 గా నిర్ణయించామని, పూర్తి వివరాలకు వీ చంద్రశేఖర్ (9396972349)ను సంప్రదించాలన్నారు. ఉదయం 9 గంటలకే పోటీలు ప్రారంభమవుతాయని క్రీడాకారులు సకాలంలో స్టేడియం వద్దకు చేరుకోవాలని సూచించారు. ఖమ్మం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రతినిధులు చంద్రశేఖర్, జే శ్రీనివాస్, శ్రీనివాస్, డీ సత్యనారాయణ, లక్ష్మణ్‌రావు, పాపారావు, ఎం అనిల్, రమేష్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పోస్టర్ విడుదల

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరాటౌన్, జనవరి 12: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించనున్న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2025 పోస్టర్‌ను వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ఆదివారం వైరా క్యాంపు కార్యాలయంలో విడుదల చేశారు. ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే మంచి సంకల్పంతో కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహిస్తుందన్నారు. కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌కు దరఖాస్తు చేసుకునేందుకు 01.02.2025, పరీక్ష తేదీ 23.03.2025గా నిర్ణయించి దానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, నాయకులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, సూరంపల్లి రామారావు, ఏదునూరి సీతారాములు, శేఖర్, గంగారావు, శ్రీను, మిట్టపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వైరాటౌన్, జనవరి 12: నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన లబ్ధిదారులకు వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం అందజేశారు. నియోజకవర్గంలో రూ.78.11లక్షలు విలువ గల 240 చెక్కులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.

పాఠశాలల్లో సంక్రాంతి సంబురాలు

త్రివేణిలో సంక్రాంతి సంబురాలు

శ్రీచైతన్యలో పోటీలను పరిశీలిస్తున్న డైరెక్టర్

గీతాంజలిలో బోగి మంటలు

పెనుబల్లి : చిన్నారులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

వైరాటౌన్ : ముగ్గులు వేస్తున్న దృశ్యం

న్యూవిజన్‌లో బోగి పండ్లు పోస్తున్న యాజమాన్యం స్ఫూర్తి

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 12 : ఖమ్మం నగరంలోని పలు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ముగ్గుల పోటీలు, బోగి మంటలు, సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహించారు. శ్రీచైతన్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, అకడమిక్ డైరెక్టర్ బి సాయిగీతిక, చింతనిప్పు శ్రీదేవి, ఏజీఎంలు సీహెచ్ బ్రహ్మం, జీ ప్రకాష్, జి గోపాలకృష్ణ పాల్గొన్నారు. త్రివేణిలో సంక్రాంతి సంబురాలను నిర్వహించారు. ఈ వేడుకల్లో చైర్మన్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, కృష్ణవేణి-త్రివేణి విద్యాసంస్థల అధినేత యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. గీతాంజలి పాఠశాలలో బోగి మంటలు, సంక్రాంతి సంబురాలు ఘనంగా చేశారు. ఈ వేడుకల్లో డైరెక్టర్స్ టీవీ అప్పారావు, అరుణ్, పద్మ పాల్గొన్నారు. న్యూవిజన్ విద్యాసంస్థల్లో జరిగిన సంక్రాంతి వేడుకల్లో పిల్లలపై బోగి పండ్లు పోయడంతో బోగి మంటలు వేసి ఘనంగా నిర్వహించారు. న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సీహెచ్‌జీకే ప్రసాద్, అకడమిక్ డైరెక్టర్ సీహెచ్ కార్తీక్, స్ఫూర్తి పాల్గొన్నారు.

క్రాంతి జూనియర్ కళాశాలలో..

వైరాటౌన్, జనవరి12: ఠాగూర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత ముగ్గుల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సంక్రాంతి రవికుమార్ మాట్లాడారు. విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, అధ్యాపకులు చైతన్యలత, ధనమ్మ, ఎన్ఎస్ఎస్ పివో లింగారావు, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారావు, అధ్యాపకులు వేణు, మజీద్, రాము, నరేంద్ర పాల్గొన్నారు.

మండలంలో భోగి వేడుకలు

పెనుబల్లి, జనవరి 12: మండలంలోని పలు ప్రైవేటు పాఠశాలలు, పలు ప్రాంతాల్లో భోగి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భోగి మంటలు వేసి నృత్యాలు చేశారు. చిన్నారులకు భోగిపండ్లు పోసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని సంతోషంగా పండుగను జరుపుకున్నారు.

తృటిలో తప్పిన పెనుప్రమాదం భారీగా స్తంభించిన ట్రాఫిక్

ప్రైవేటు ట్రావెల్స్ బస్సును ఢీకొన్న లారీ

రెండు లారీల క్యాబిన్లు నుజ్జైన దృశ్యం

కొణిజర్ల, జనవరి 12: ఫ్లయాష్ లోడ్‌తో వేగంగా వస్తున్న లారీ ఎదురుగా వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ వాహనాన్ని ఢీకొట్టి అనంతరం మరో కంటైనర్‌ను ఢీకొన్న ఘటన మండల కేంద్రమైన కొణిజర్ల సమీపంలోని ఎన్ఎస్పీ కెనాల్ వద్ద ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో సుమారు 55 మంది ప్రయాణికులతో వెళ్తున్న ప్రైవేటు బస్సు తృటిలో పెనుప్రమాదం నుంచి బయట పడింది. స్థానికులు, పోలీసులు తెలిపిన ప్రకారం.. పెద్దపల్లి జిల్లా రామగుండం నుంచి ఫ్లయాష్ లోడ్‌తో వెళ్తున్న లారీ దాని ఎదుట హైదరాబాద్ నుంచి ఒరిస్సాలోని మల్కాన్‌గిరి వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సును ఢీకొట్టి అదే వేగంతో ఎదురుగా ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న కంటైనర్ వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో కంటైనర్, లారీ రెండు క్యాబిన్లు నుజ్జునుజ్జు కాగా లారీ డ్రైవర్ ఓర్సు స్వామికి, కంటైనర్లలో ప్రయాణిస్తున్న డ్రైవర్లు ఆరీఫ్‌ఖాన్, మరో డ్రైవర్ ధర్మేందర్‌యాదవ్‌కు గాయాలయ్యాయి. ప్రమాదానికి గురైన ప్రైవేటు ట్రావెల్ బస్సు రోడ్డు పక్కనే ఉన్న క్వారీలోకి దిగిపోగా డ్రైవర్ ప్రదీప్ చాకచక్యంగా వ్యవహరించి బస్సును రోడ్డుపైకి తీసుకొచ్చాడు. బస్సులో మొత్తం 55 మంది ప్రయాణికులు ఉండగా ఐదుగురు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అద్దాలు ధ్వంసం కాగా పెనుప్రమాదం నుంచి బయటపడినట్లైంది. ఎన్ఎస్పీ కెనాల్ సమీపంలో జరిగిన ప్రమాద ధాటికి రెండు లారీల క్యాబిన్లు నుజ్జై ఇరుక్కుపోవడంతో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. వైరా ఏసీఎం ఎం.రెహమాన్, సీఐ సాగర్, కొణిజర్ల ఎస్సై సూరజ్ ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

కొణిజర్ల : సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

వేంసూరు: సమ్మేళన కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు

కొణిజర్ల, జనవరి12: కొణిజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఆదివారం కొణిజర్లలోని శ్రీరామ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. తాము చదువుకున్న రోజులలో పాఠశాలలో జరిగిన స్మృతులను గుర్తు చేసుకున్నారు. బాల్య స్నేహితులను కలుసుకొని 20 ఏళ్ల తర్వాత పాత రోజులను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో గురువులు మొహ్మద్ హుస్సేన్, ఆళ్ల రవికుమార్, జీ.వెంకటేశ్వరరావు, జీ.కృష్ణారావు, వీ.కృష్ణారావు, కే.ఉమాశంకర్‌రావు, చెన్నకేశరెడ్డి, జే.కోటయ్య, డీ.వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, పూర్వవిద్యార్థులు చల్లగుండ్ల శివరామకృష్ణ, పెరిక నాగరాజు, నల్లమోతు శైలజ పాల్గొన్నారు.

వేంసూరు, జనవరి 12: మండల పరిధిలోని అడసర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1996-1999 కాలంలో 8 నుంచి 10వ తరగతి వరకు చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. విద్యార్థులకు ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని నాటి జ్ఞాపకాలను నెమరువేసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం అందరూ సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీనివాసరెడ్డికి సంద్ర పరామర్శ

శ్రీనివాసరెడ్డిని పరామర్శిస్తున్న సంద్ర

సత్తుపల్లి, జనవరి 12: సీసీ రోడ్డు విషయంలో అధికార పార్టీ నాయకుల వేధింపులు తాళలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరిన మండల పరిధిలోని రేజర్ల గ్రామానికి చెందిన హనుమతరెడ్డి శ్రీనివాసరెడ్డిని ఆదివారం మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలంటూ భరోసా కల్పించారు. కార్యక్రమంలో వేమిరెడ్డి గోపాలరెడ్డి, నంద్యాల వెంకటరెడ్డి, దేశిరెడ్డి సత్యనారాయణరెడ్డి, గుర్రాల సురేష్, విసంపల్లి వెంకటేశ్వరరావు, కూసంపూడి రామారావు తదితరులు ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్లను ఆదివారం మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ.. రాబోయే ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, నాయకులు అద్దంకి అనిల్, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, కూసంపూడి రామారావు, మధు, చాంద్‌పాషా, షేక్ ఆయూబ్‌పాషా, వేణు, పవన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి నివాళి

కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న లింగాల

ముదిగొండ, జనవరి 12: మండల పరిధిలోని మల్లన్నపాలెం మాజీ సర్పంచ్ కోలేటి శ్రీనివాస్‌కు బీఆర్ఎస్ నాయకులు నివాళి అర్పించారు. శ్రీనివాస్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మూడు రోజుల క్రితం మృతిచెందాడు. ఆయన కుమారులు విదేశాల్లో ఉండడంతో వారు వచ్చాక ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, సీడ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు మృతదేహంపై పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వారి కుంటుంబ సభ్యులను పరామర్శించారు. నాయకులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, బంక మల్లయ్య, సిల్వరాజు, పచ్చా సీతరామయ్య, కోటి అనంతరాములు, వీరబాబు, నాగార్జున పాల్గొన్నారు.

ప్రశాంతంగా టైలరింగ్, డ్రాయింగ్ పరీక్షలు

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 12: టెక్నికల్ సర్టిఫికెట్ పరీక్షలైన టైలరింగ్, డ్రాయింగ్ పరీక్షలు ఆదివారం నగరంలోని ఐదు కేంద్రాల్లో నిర్వహించారు. ఎన్ఎస్ఎస్‌సీ కాలనీ ప్రభుత్వ స్కూల్‌లో 139 మందికి 116 మంది హాజరుకాగా 23 మంది గైర్హాజరయ్యారు. శాంతినగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 230 మందికి 166 మంది హాజరై, 64మంది గైర్హాజరయ్యారు. ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో 170మందికి 115మంది హాజరుకాగా 55మంది గైర్హాజరయ్యారు. రిక్కాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 49మందికి 42మంది హాజరై ఏడుగురు గైర్హాజరయ్యారు. నయాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 82మందికి 62మంది హాజరై 20 మంది గైర్హాజరయ్యారు. పరీక్షలు జరుగుతున్న కేంద్రాలను ఇన్‌చార్జి డీఈవో కేశవపట్నం రవికుమార్ తనిఖీ చేశారు.

రైతు సంఘంలో సభ్యులుగా చేరాలి

వైరాటౌన్, జనవరి 12: నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు సంక్రాంతి, బోగి మంటల్లో దగ్ధం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు బొంతు సమత అన్నారు. ఆదివారం రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా సుందరయ్యనగర్‌లో ఇంటింటికి రైతు సంఘం సభ్యులు చేర్పించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సమత మాట్లాడుతూ.. రైతులందరూ రైతు సంఘంలో చేరి సమస్యల పరిష్కారం కోసం సంఘటిత పోరాటం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు వ్యవసాయ మార్కెట్లు తీసుకొచ్చే ప్రయత్నం విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

మైనార్టీ కళాశాలలో ప్రవేశాలకు నోటిఫికేషన్

సత్తుపల్లిటౌన్, జనవరి12: సత్తుపల్లి పట్టణంలోని గుడిపాడు రోడ్డులో ఉన్న తెలంగాణ మైనార్టీ గురుకుల కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి 5వ తరగతి(ఇంగ్లీష్ మీడియం), ఇంటర్ ఎంపీసీ, బైపీసీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కే.వెంకటరామయ్య తెలిపారు. ఈ నెల 18 లోగా దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు tmreis.cgg.gov.in, http://tmreis.telangana. gov.in వెబ్‌సైట్లలో చూసుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు 7331170864, 8328111525 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేయండి

మధిర, జనవరి 12: పర్యావరణానికి అనుకూలమైన ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేయాలని ప్యూర్‌ఈవీ సీఈవో రోహిత్‌వదేరా అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహన తయారీలో ఒకటైన క్యూఈవీ కొత్త షోరూంను అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ.. అధునాతన సాంకేతికతను ఉన్నత శ్రేణి ఉత్పత్తులను డెలివరీ చేయడానికి వినియోగదారులకు అందుబాటులో ఉండేలా ఈ వాహనాలు ఉంటాయన్నారు.

ఉచిత వైద్య శిబిరం

కూసుమంచి (నేలకొండపల్లి), జనవరి 12: నేలకొండపల్లిలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నూతక్కి గంగాధర్ రావు ఫౌండేషన్ నిర్వహించింది. 192 మందిని డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ రాజేశ్ పరీక్షించి, మందులు ఉచితంగా ఇచ్చారు. ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, డాక్టర్ కొల్లు అనుదీప్, సభ్యులు దండా సూర్యనారాయణ, భాస్కర్‌రావు, జమాల్ పాషా, అబ్దుల్ రహీం, నర్సింహారావు, నాగేశ్వరరావు, మల్లికార్జున్‌రావు పాల్గొన్నారు.

పిచ్చి కుక్క దాడిలో 15 మందికి గాయాలు

రోదిస్తున్న చిన్నారి

మధిర, జనవరి 12: పట్టణంలోని ఎస్సీకాలనీలో ఓ పిచ్చికుక్క దాడిలో చిన్నారులు, వృద్ధులు, పిల్లలు మొత్తం 15 మంది గాయపడ్డారు. ఆదివారం ఎస్సీకాలనీలో పిచ్చికుక్క ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ 15మందిపై దాడి చేసి గాయపరిచింది. గాయపడిన వారంతా మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యచికిత్స పొందుతున్నారు.

గూడ్స్ రైలు కింద పడి 12 గేదెలు మృతి

కారేపల్లి, జనవరి12: గూడ్స్ రైలు కింద పడి 12 గేదెలు మృతిచెందిన ఘటన కారేపల్లి సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. కారేపల్లి ఈద్గా సమీపంలో మేత మేస్తున్న గేదెలు నీటి కోసం సమీపంలో ఉన్న వాగువైపుకు రైల్వేట్రాక్ దాటి వెళ్తున్నాయని, అదే సమయంలో డోర్నకల్ నుంచి కొత్తగూడెం వెళ్తున్న గూడ్స్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 12 గేదెలు మృత్యువాతపడ్డాయి. గేదెలపై నుంచి గూడ్స్ రైలు దూసుకెళ్లడంతో రైలు కింద గేదెలు ఇరుక్కుపోయాయి. ప్రమాద విషయాన్ని గూడ్స్‌డ్రైవర్ కారేపల్లి స్టేషన్‌మాస్టర్‌కు తెలపడంతో రైల్వే సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకొని గూడ్స్ కింద ఇరుక్కుపోయిన గేదెలను తొలగించే పని చేపట్టారు.

కార్మిక సమస్యల పరిష్కార వేదిక 'సీఐటీయూ'

కారేపల్లి, జనవరి12: కార్మికుల పరిష్కార వేదిక సీఐటీయూ అని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ముదాం శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం కారేపల్లిలో బాగం రామనర్సయ్యభవన్‌లో కేలోతు రవి అధ్యక్షతన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) సమావేశం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పెయింటింగ్ వర్కర్స్ సీఐటీయూలో చేశారు. అనంతరం పెయింటర్ యూనియన్ కమిటీని ఎన్నుకున్నారు. దోనోజు లక్ష్మణాచారి, మేడికొండ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కోడిపందేల స్థావరాలు పసిగట్టేందుకు డ్రోన్ కెమెరాలు

కోండిపందేల నిర్వహించే ప్రాంతాలను పరిశీలిస్తున్న పోలీసులు

పెనుబల్లి, జనవరి 12: కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పెనుబల్లి మండలంలో కోడిపందేలు నిర్వహించే పలు ప్రాంతాలను స్థానిక పోలీసులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ నేపథ్యంలో జిల్లా సరిహద్దు టాస్క్‌ఫోర్సు బృందాలు డ్రోన్ కెమెరాలు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే కోడిపందెలను నియంత్రించేందుకు డివిజన్, మండల గ్రామస్థాయిలో టీంలను ఏర్పాటు చేసి నిలువరించేలా పకడ్బందీగా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. డ్రోన్ కెమెరాల ద్వారా కోడిపందెలు, బెట్టింగ్, పేకాట శిబిరాలపై దాడులు చేసి కేసులు నమోదు చేస్తామన్నారు. గత సంవత్సరంలో కోడిపందేలు నిర్వహించిన వారిని, కత్తులు కట్టే వారిని గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సత్తుపల్లి రూరల్ సీఐ ఎం.ఎల్.ముత్తిలింగయ్య, టాస్క్‌ఫోర్సు సీఐ ఎస్.తిరుపతి, వీ.ఎం.బంజర ఎస్సైస కే.వెంకటేష్, టాస్క్‌ఫోర్సు ఎస్సై సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

బాహ్య ప్రపంచం పట్ల అవగాహన కలిగి ఉండాలి

దండం సత్యనారాయణరెడ్డి, అలివేలు దంపతులను గజమాలతో సత్కరిస్తున్న పూర్వవిద్యార్థులు

ఎర్రుపాలెం, జనవరి 12: విద్యార్థి దశ నుంచే బాహ్య ప్రపంచం పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రతి విషయాన్ని చిన్నతనం నుంచే అలవర్చుకోవడం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మక పెరుగుతుందని కాకతీయ యూనివర్సిటీ విశ్రాంత అధ్యాపకులు ప్రొఫెసర్ పింగళి నరసింహారావు అన్నారు. మండల కేంద్రంలోని సర్దార్ జమలాపురం కేశవరావు మెమోరియల్ జూనియర్ కళాశాల 25 సంవత్సరాలు పూర్తి చేసుకొని 26వ సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా సిల్వర్‌జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ దండం సత్యనారాయణరెడ్డి, అలివేలు దంపతులను ఘనంగా సన్మానించారు. విశిష్ట అతిథులుగా కాకతీయ రిటైర్డు ప్రొఫెసర్ ఆర్.నరసింహారావు, కాకతీయ యూనివర్సిటీ రిటైర్డు డైరెక్టర్ జీ.యాదవరెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ అంకసాల సాంబశివరావు, డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ జమలాపురపు గోపాలకృష్ణారావు, మిరియాల శ్యాంప్రసాద్, సౌజన్య, నాగేశ్వరావు, పూర్వవిద్యార్థులు కొమ్మూరు శ్రీనివాసరావు, గూడూరు నరసింహారెడ్డి, పగడాల రామారావు, షేక్ నాగుల్‌మీరా పాల్గొన్నారు.

ఇందిరమ్మ భరోసా వర్తింపజేయాలి

మాట్లాడుతున్న భూక్యా వీరభద్రం

వైరాటౌన్, జనవరి 12: మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పేదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో పేదలకు వర్తించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద సంవత్సరానికి రూ.12 వేలు వర్తింపజేయాలని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైరాలోని బోడేపూడి భవనంలో ఆదిఆరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు పేదలందరికీ సంవ